

## ఇంద్రవెల్లి సభను విజయవంతం చేద్దాం

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పిలుపు


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 | ■ 11 పేజీలు


- హోటళ్లు, రెస్టారెంట్లలో కుళ్లిన భోజనంపై ఘుమఘుమలాడే రసాయనాలు
- నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు
- రోజుల పాటు ఫ్రిజ్లో మాంసం నిల్వలు
- వినియోగించిన నూనె మళ్లీ మళ్లీ వాడకం
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- నిర్మల్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో బయటపడ్డ బాగోతం..

# బిర్యానీ మాటున బీమారి..!





10

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సరదాగా, వీకెండ్లో కుటుంబీకులు, స్నేహితులతో బిర్యానీ తిందామని రెస్టారెంట్, హెూటల్కు వెళ్లామనుకునే వారు ఒక్క క్షణం ఆలోచించండి. పైన పటారం.. లోన లోటారం అన్న చందంగా మారింది. జిల్లాలోని పలు హోటళ్లు, స్వీటాపుల పరిస్థితి. ఇందుకు అధికారులు తాజా తనిఖీల్లో బయటపడిన కల్తీకారక ఆహారపదార్థాలే నిదర్శనం, మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, అదాలతో అలంకరణ, గార్డెన్, రెస్టారెంట్‌కు వెళితే ఆకర్షించేలా వెయిటర్ డ్రెస్ కోడ్ చూసి చాలా బాగుందనుకునే వారికి అక్కడి కిచెనన్ను చూస్తే విస్తుపోవాల్సిందే. ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు నామ్‌కే వాస్తే జరిమానాకే పరిమితమవుతూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



### దుబాయి మృతుల వారసులకు
## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

- జపాన్ పర్యటన నుంచి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన సీఎం

ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకులు కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దుబాయి నుంచి మృత దేహాలను స్వదే శానికి త్వరగా తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జపాన్ పర్యటనలో ఆయన గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా తన నిర్ణయాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 11లో



రాష్ట్ర గవర్నర్‌ను
### కలిసిన ఎంపీ నగేష్

ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసుల అధికారం ఐటీడీఏ పీవోలకే ఉండాలని, రాష్ట్ర గిరిజన సలహా మండలి సమావేశం జరపాలని ఆదివాసీ నేతలు కోరారు. 11

### రిమాండ్‌కు తరలించిన నిందితుడు
## చికిత్స పొందుతూ మృతి

- జైలర్ నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
- ముధోల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన



6

### భూ సమస్యల పరిష్కారానికే
# భూ భారతి చట్టం

- రైతుల భూములకు భరోసా కల్పిస్తాం
- ప్రతీ ఏడాది డిసెంబర్ 31న రికార్డులు అప్డేట్ చేస్తాం
- ఏ సందేహం ఉన్నా ఫిర్యాదు చేయొచ్చు
- పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- భూ భారతి చట్టం.. రైతుల చుట్టం
- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా




భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలి పారు. గురువారం మామడ మండల కేంద్రంలోని రైతు వేది కలో భూభారతి, నూతన ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రా రంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్ తర్వాత లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్‌లో భూ మ్యాపింగ్ నమోదవుతుందన్నారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. సీనియర్ అధికారులు, భూ చట్టాల, న్యాయ నిపుణులు కసరత్తు చేసిన తర్వాత భూభారతి చట్టం రూపు దాల్చిందన్నారు.



# భూభారతి చట్టంతో భూసమస్యల పరిష్కారం

■ భూ భారతితో వివాదాలు పరిష్కారం ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి, నూతన ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్‌లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. సీనియర్ ఉన్నత అధికారులు, భూ చట్టాల, న్యాయ నిపుణులు ఎంతో కాలం కసరత్తు చేసిన తర్వాత భూభారతి చట్టం రూపు దాల్చిందని తెలిపారు. సదస్సులో రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలపై వివరాలు తెలియజేసారు. మండలానికి చెందిన రైతుల నుండి భూసంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్ష నిర్వహించారు. కొత్త చట్టంతో తమ సమస్యలు తొలగిపోతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించి, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాల న్నారు. పెండింగ్‌లో ఉన్న ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జాబితాను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డు గదిని తనిఖీ చేసి అన్ని రకాల రిజిస్టర్లు సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వ్యవసాయ అధికారి సంధ్యారాణి, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## మైనర్ బాలికను రక్షించిన పోలీసులు

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయిన బాలికను పోలీసులు రక్షించారు. బాలికను తీసుకు వెళ్తున్న యువకుడిని అరెస్ట్ చేసి బాలికను సఖీ కేంద్రంలో అప్పగించారు. రైల్వే జీఆర్పీ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొత్తూరుకు చెందిన కాంచన దేవి కూతురు గత రెండు రోజుల క్రితం ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. కాంచన దేవి పిర్యాదు మేరకు కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో అదృశ్యం కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు బాలికను బీహార్ రాష్ట్రానికి చెందిన వివేక్ సింగ్ అనే యువకుడు రక్సాల్ ఎక్స్ప్రెస్‌లో బీహార్‌కు తీసుకువెళ్తున్నట్లు తెలుసుకున్నారు. వెంటనే కాగజ్‌నగర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించగా.. జీఆర్పీ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు తన బృందంతో రైలు కాగజ్‌నగర్ చేరుకోగానే తనిఖీలు చేపట్టారు. యువకుడు వివేక్ సింగ్ ను, బాలికను అదుపులోకి తీసుకుని కొత్తూరు పోలీసులకు సమాచారం అందించారు. బాలిక మైనర్ కావడంతో సఖీ కేంద్రానికి సమాచారం ఇచ్చి అధికారులకు అప్పగించారు. యువకుడిని కొత్తూరు పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## గ్యాస్, పెట్రోల్ ధరల పెంపుపై నిరసన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలనీ ఓపీడీఆర్ ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఓ పీడీఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహేందర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రచారం చేసుకునేది 100 శాతం అమలు చేసేది 10 శాతం ఇది మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో భాగమేనని విమర్శించారు. దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఈ సంక్షోభాన్ని కార్మికులు ప్రజలపై, పోవడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలనే అమలుకు పూనుకున్నదనీ విమర్శించారు. ఈ 10 ఏండ్ల కాలంలో ఎన్‌డీఏ సర్కారు ప్రభుత్వం పరిశ్రమల మూసివేత, వాటాల విక్రాయం, స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చి పెట్టడమే పనిగా పెట్టుకున్నదనీ పేర్కొన్నారు. దీనినే అభివృద్ధిగా చెప్పుకుంటునదనీ దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న విధానాలన్నీ ప్రజల కోసమేని బుకాయిస్తున్నదనీ విమర్శించారు. రైల్వే, రక్షణ, బీమా విమాన సహజ వాయువు, బ్యాంకింగ్ లాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో వాటాలు పెట్టుబడులు ఉపసంహరించుకొని విదేశీ స్వదేశీ పెట్టుబడుదారులకు అవకాశాలు కల్పిస్తున్నదినీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం లాభాల్లో నడుస్తున్న కీలక రంగమైన బొగ్గు పరిశ్రమలో 100% విదేశీ స్వదేశీ పెట్టుబడుదారులకు తలుపులు తెరుస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడం దుర్మార్గమైన చర్యనీ మండి పడ్డారు.గత యూపీఏ 2 ప్రభుత్వం243 బొగ్గు బ్లాకులను క్యాప్టివ్ మనిషిగా వేలం ద్వారా బడ పెట్టుబడిదారీ కంపెనీలకు అప్పగించినప్పుడు నీతులు వల్లించిన ఎన్ డి ఏ ప్రతిపక్షం ఇప్పుడు ఏకంగా 100% అంటే బొగ్గు రంగాన్ని విదేశీ స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు తెగ నమ్ముకునే కుట్ర తప్ప మరొకటి కాదన్నారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు ఏన్నం శంకర్, బంక నారాయణ, వెంకటేశ్వర గౌడ్, మాణిక్, యాదగిరి పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధార్ కార్డు తప్పనిసరి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఈనెల 18 నుండి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారు ఆధార్ కార్డును తీసుకొని రావాలని ఆదిలాబాద్ డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ గురువారం సూచించారు. దీని ద్వారా వ్యాధి గ్రస్తుల సమాచారం అంతర్జాలంలో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. రిమ్స్, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు.



## ఇంటి యజమానుల పేర్లలో తప్పులు లేకుండా చూడాలి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఇంటి యజమానుల వివరాలు మున్సిపల్ రికార్డుల్లో తప్పుగా నమోదు అవుతున్నాయని వాటిని సరిచేసి ఇంటి యజమానుల ఇబ్బందులు తొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల ఆస్తిపన్ను చిట్టీలలో ఇంటి యజమానుల పేర్లు, ఇంటి పేర్లు తప్పులుగా నమోదు అవుతున్నాయని తద్వార ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో లిఖితపూర్వకంగా ఇచ్చిన చిట్టీలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేవని, ఆన్ లైన్ చిట్టీలలో వివరాలు తప్పులుగా నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అదికారులు స్పందించి ఆన్ లైన్ ఆస్థి పన్ను చిట్టీలలో తప్పులు లేకుండా సరిచేయాలని కోరారు. అంతే కాకుండా పట్టణంలో నివాసమున్న సింగరేణి కార్మికులు వారి పదవీ విరమణ అనంతరం వారి ఆస్తులను అమ్ముకొని స్వగ్రామాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి కొనుగోలు చేసిన వారి పేర్లను మున్సిపల్ రికార్డులో నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రాజలింగుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ(ఎ) జిల్లా ఇంఛార్జి పులిపాక శ్రీనివాస్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్, నాయకులు బొంగోని మైసయ్య, తుమ్మ శంకర్‌లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను క్యాంప్ ఆఫీసులో కలిసి వినతి పత్రం అందజేశారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, పూర్ణిమ పట్టణ సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సింగరేణి పాత క్వార్టర్సులలో నివసిస్తున్న వారికి డబ్బులు కట్టించుకుని కొంతమందికి జీవో నెంబర్ 76 ప్రకారం కొంత మందికి పట్టాలు ఇచ్చారని తెలిపారు. డబ్బులు చెల్లించిన ఇంకా కొంతమందికి పట్టాలు రాలేదనీ పేర్కొన్నారు. చాలా మంది పాత సింగరేణి క్వార్టర్సులో నివసిస్తున్న వారికి కూడా నామమాత్రపు రుసుము తీసుకొని అందరికీ జీవో నెంబర్ 58, 59 ప్రకారంగా అందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా అర్హులందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా అందరికీ రేషన్ కార్డు అందిస్తే పేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం లోపించిందన్నారు. అన్ని బస్తీలలో చెత్త రోడ్లపై పేరుకుపోతున్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోవాలిప కోరారు. బెల్లంపల్లి పట్టణానికి డంపు యార్డు అనేది సమస్యగా తయారైనదన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆమోదయోగ్యమైన స్థలాన్ని గుర్తించి డంపు యార్డు ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలోని అన్ని బస్తీలలో నీటి ఎద్దడి ఉన్నది మిషన్ భగీరథ ద్వారా నీటిని రెండు వారాలకోసారి, వారానికోసారి నీటి సరఫరా చేస్తున్నారనీ ఆరోపించారు. ప్రజలకు నీటి గురించి అవస్థలు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేకల రాజేశం, పట్టణ సహాయ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.





# భూ భారతి చట్టం రైతుల చుట్టం

**- భూమి హక్కులు భద్రం - భూ సమస్యల సత్వర పరిష్కారం - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**- రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలు పై జిల్లాలోని భీంపూర్ మండలంలో గురువారం భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జయ జయ హే తెలంగాణ పాటతో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై తహసిల్దార్ ప్రియ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు భూ భారతి చట్టం పై సందేహాలను కలెక్టర్‌కు వివరించిన అనంతరం తహసిల్దార్ వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ భూభారతి చట్టంపై గ్రామస్తులు అందరికీ అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**భూ భారతి కీలకాంశాలు...**

ధరణి స్థానం లో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేశన్ చేసే ముందు నిర్ణీత కాలం లో విచారణ, భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు, పాసుపుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, భూదార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ్ రెవెన్యు రికార్డుల నిర్వహణ, మోసపూరితనంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారాలు ఉంటాయని అన్నారు. భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టం పై అవగాహనను కల్పించుకొని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, తహసిల్దార్ ప్రియ, ప్రత్యేక అధికారి కిసాన్, శ్రీధర్ స్వామి, మండల కన్వీనర్ అశోక్, మాజీ సర్పంచ్ లింబాజి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.






## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కోదాడ న్యాయవాది కిషోర్‌పై జరిగిన దాడికి నిరసనగా లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. న్యాయవాదులపై దాడి చేయకుండా ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎస్. ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు నలినికాంత్, కోశాధికారి సుమన్ చక్రవర్తి , లైబ్రరీ సెక్రటరీ షెఫీఖ్, స్పోర్ట్స్ సెక్రెటరీ బనావత్ సంతోష్, లేడీ రెప్రెసెంటేటివ్ జి. పద్మ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రహేమతుల్లా, రెడ్డిమల్ల ప్రకాశం, సదాశివ, సీనియర్ న్యాయవాదులు భూమరెడ్డి, గడికొప్పుల కిరణ్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, న్యాయవాదులు తాజొద్దీన్, రుమాన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో సమానత్వం పెరిగింది

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

సన్న బియ్యంతో సమానత్వం పెరిగిందని నిర్మల్ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ అన్నారు. గురువారం పరిమండల్ గ్రామంలో లబ్ధిదారుని నివాసంలో మధ్యాహ్న భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంపన్నులతో సమానంగా పేద మధ్యతరగతి ప్రజలకు కూడా సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.



# విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించేలా విద్యను అందించాలి



**సోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

గురువారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. పాఠశాలలోని ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రయోగశాలలో విద్యార్థులకు ఖగోళ శాస్త్రం, భౌతిక శాస్త్ర ప్రయోగాలు, మానవ శరీర ధర్మ శాస్త్రానికి సంబంధించి పరిజ్ఞానం పెంపొందించేలా వివిధ రకాల నమూనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన నమూనాల వల్ల ఆచరణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలు సులువుగా అర్థమవుతాయని తెలిపారు. ఈ ప్రయోగశాలను ఉపయోగించి పాఠశాలలోని విద్యార్థులందరికీ నైపుణ్యాలు పెంపొందించేలా ఆచారనాత్మక విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని ఏ ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఇటువంటి ప్రయోగశాల లేదని అన్నారు. ఇటువంటి సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల్లో పఠనాసక్తి, నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. కాగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేలా, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రత్యేక చొరవతో సుమారు 19 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో మొదటగా జిల్లాలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రయోగ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల్ రూరల్ మండలం అనంత పేట్ కేజీబీవీ, మామడ మండలం పొన్కల్ ప్రభుత్వ పాఠశాల, తాండూరు మండలం బోసి ప్రభుత్వ పాఠశాలలో ఒక్కో పాఠశాలకు సుమారు 5 లక్షల చొప్పున వ్యయంతో ఈ ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, సెక్టోరల్ అధికారి రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి వినోద్, తహసిల్దార్ మల్లేష్, ఎంఈఓ పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

2025-26 విద్యా సంవత్సరానికి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల పథకం కొరకు అర్హత గల జూనియర్ కళాశాలల నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, దివ్యాంగులు, మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించేందుకు గాను జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలను నూతనంగా ఎంపిక చేసేందుకు రెసిడెన్షియల్ వసతి కలిగిన విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి, పోటీ పరీక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతం కలిగిన రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల 5 సంఎలకు సంబంధించిన అకడమిక్ ప్రొఫైల్‌తో పాటు ఆన్‌లైన్‌లో telanganaepass. cgg. gov.in వెబ్సైట్ ద్వారా తమ కళాశాల ఈ-పాస్ యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయి ఈ నెల 30వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్‌లైన్ కాపిని మే 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. కళాశాల బిఐఈ అనుబంధ ధృవీకరణ, భవనం, వసతిగృహ వివరాలు, తరగతి గదులు, భోజనశాల, వసతిగృహ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వివరాలు సమర్పించాలని, కళాశాల అకడమిక్ రికార్డు, ఇంటర్మీడిట్ ఫలితాలలో కళాశాల ఉత్తీర్ణత 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. ఐ.ఐ.టి./ జె.ఈ.ఈ. / ఎ.ఇ.ఇ.ఇ.ఇ./ ఎంసెట్ పోటీ పరీక్షలలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టీ వివరాలు, వారి అనుభవం వివరాలు, కళాశాల ల్యాబ్, గ్రంథాలయ వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పోషకాహారం తీసుకోవాలి

**వాంకిడి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

చిన్నారులందరికీ పోషకాహారం తప్పనిసరి అందించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కుమారి అన్నారు. వాంకిడి మండలంలోని ఇందాని గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ పౌష్టికాహారం లోపిస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు.






## ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లింపు
# ప్రక్రియ వేగవంతం చేయాలి

**వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్**

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
ఎల్ఆర్ఎస్ -2020 పథకంలో భాగంగా లే-అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో ఎల్ఆర్ఎస్. రుసుము వసూలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. - 2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీ లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ అందజేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక



సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు రుసుము వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారుల నుండి ఎల్ఆర్ఎస్. రుసుము వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు రుసుము పూర్తి స్థాయిలో చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రుసుము వసూలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కరపత్రాలను
# ఆవిష్కరించిన ఎంఈఓ

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దౌడపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి హెలెన్ దారతి బడి బాట కపరత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.... విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు సతీష్, రాజ కుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగ్దేవిలో ఫేర్వెల్ హంగామా

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ పార్టీ వేడుకలు మంచిర్యాల గార్డెన్స్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ పెట్టం మల్లేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**తాండూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేదరి వాడకు చెందిన మహిళలు మంచినీటి కోసం గురువారం రోడ్డెక్కారు. దాదాపు గంట పాటు ఖాళీ బిందెలతో రహదారి పై మహిళలు నిరసన వ్యక్తం చేయడంతో రాకపోకలు నిలిచాయి. గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీళ్లు సరిపడా రావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతి పంపులు కూడా పని చేయడం లేదని, దీంతో మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహిళలు చేస్తున్న నిరసనను తెలుసు



కుని అక్కడికి వచ్చిన గ్రామ పంచాయతీ ఈవో దివాకర్ ను మహిళలు నిలదీశారు. వారం రోజుల్లోగా మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని ఈవో హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా కార్యక్రమం విరమించారు.

# మున్సిపల్ సిబ్బంది తీరుపై మండిపడ్డ బీజేపీ నాయకులు



**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
పీఎం స్వానిధి ఫ్లకార్డు బోర్డులను లబ్ధి పొందిన చిరు వ్యాపారులకి అందించాలని బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్‌కు పట్టణ బీజేపీ నాయకులు వినతి పత్రం అందించారు. అనంతరం పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో పట్టణ వ్యాప్తంగా దాదాపు 3000 మంది చిరువ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వానిధి పథకాన్ని వర్తింపజేసి 10 వేల నుండి 50 వేల వరకు లోన్స్ అందించిందని, లబ్ధి పొందిన చిరు వ్యాపారుల దుకాణ సముదాయాల ముందు మోదీ, సంబంధిత యజమాని ఫోటోతో ఉంచవలసిన బోర్డులను లబ్ధిదారులకు అందించకుండా మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. కౌన్సిల్లో అధికారంలో ఉన్నవారే ఎలక్షన్ సమయంలో బీజేపీకి ఓట్లు మైనస్ కావాలనే ఉద్దేశంతో ఈ పథకం ఫ్లకార్డ్స్ కనిపియ్యకుండా పక్కకు పారేశారన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరారు. లబ్ధిదారులకు ఈ ఫ్లర్డులను వెంటనే అందించాలని లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పట్టణ బీజేపీ నాయకులు ఉన్నారు.



## పాత బకాయిలు పూర్తి చేసి
# బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్**

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో 2024-25 యాసంగి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైస్ మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న బియ్యంకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లకు గతంలో కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలకు సంబంధించి పాత బకాయిలు లేకుండా పూర్తి చేయాలని, బ్యాంక్ గ్యారంటీలు వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలోఈ సీజన్‌లో ధాన్యం కేటాయించడం జరుగదని తెలిపారు. ధాన్యం దిగుమతి ఎలాంటి కోతలు లేకుండా చేయాలని తెలిపారు.వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు స్థలం
# కేటాయింపు పత్రాలు పంపిణీ

**కాసిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
మందమర్రి ఏరియా కళ్యాణిఖని ఓపెన్ కాస్టు భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ సెంటర్‌లో స్థలం కేటాయింపు పత్రాలను రెవెన్యూ, సింగరేణి ఆధ్వర్యంలో గురువారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామం కెకె ఓసి ముంపునకు గురైన 299 మంది లబ్ధిదారులకు స్థలం కేటాయింపు పత్రాలను ఎమ్మెల్యే వినోద్, ఆర్డీవో హరికృష్ణ, జిఎం దేవేందర్ చేతులమీదుగా పంపిణీ చేశారు.

# సమ్మర్ క్యాంప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
సమ్మర్ క్యాంప్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ ఛాంబర్‌లో వేసవి శిక్షణ శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో వచ్చే నెల మే 1 నుండి మే 31, 2025 వరకు 6 నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాలబాలికలకు, యువతకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించుటం జరుగుతుందన్నారు. మే 1 నుండి 31 వరకు ప్రతి రోజు ఉదయం 6.00గంటల నుండి 8.00గంటల వరకు, సాయంత్రం 5.00 గంటల నుండి 7.00గంటల వరకు ఆయా వివిధ రకాల క్రీడలలో నిర్వాహకులు శిక్షణ ఇస్తారున్నారు. ఈ సందర్భంగా క్రీడా సామగ్రిని కలెక్టర్ శిక్షణ నిర్వాహకులకు అందించారు. క్రీడా శిబిరాల నిర్వహాకులు/కోచ్లు వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని తమ తమ శిక్షణ శిబిరం వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగు నీటి సౌకర్యాన్ని కల్పించి, ఓ.ఆర్.యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు తమ సమయాన్ని




వృదాచేయకుండా శిక్షణ శిభిరాలకు హాజరై వారి ప్రతిభను వెలికితీసి సానబెట్టెందుకే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ శిభిరాలను నిర్వహిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను శిభిరాలకు పంపి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల వారు గూగుల్ ఫాం ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియెట్ గణేష్, పార్థసారథి, డీఈఓ శ్రీనివాస్ కోచ్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## క్యాతన్‌పల్లి రైల్వే గేటు
# శాశ్వతంగా మూసివేత

మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
క్యాతన్‌పల్లి రైల్వే గేటు గురువారం నుంచి శాశ్వతంగా మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇటీవల క్యాతన్ పల్లి రైల్వే గేటుపై నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు ప్రారంభించారు.రైల్వే గేటు గుండా వెళ్లే వాహనదారులకు ప్రత్యామ్నాయంగా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు జరుగుతున్న తరుణంలో రైల్వే అధికారులు బుధవారం గేటును మూసివేస్తున్నట్లు గేటుకు పోస్టర్లు అతికించారు. గురువారం సాయంత్రం నుండి వాహనదారులు గేటుగుండా ప్రయాణించకుండా గేటు ముందు ఇనుప రాడ్లతో శాశ్వతంగా మూసివేశారు.

## మైనార్టీల సమస్యలను
# పరిష్కరించండి



ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని మాజీ డీసీసీ చైర్మన్ సాజిద్ ఖాన్ అన్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మనోహర్‌ను గురువారం సన్మానించి, అభినందనలు తెలిపారు. మైనార్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని విన్నవించారు.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభం



వాంకిడి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
వాంకిడి మండలం ఎనోలి గ్రామంలో డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు ఆదేశాలతో ఐదు లక్షల రూపాయలతో నిధులు మంజూరైన సీసీ రోడ్ పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య

నెన్నెల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)



నెన్నెల గ్రామంలో గురువారం ఆర్థిక పరిస్థితులు అనుకూలించక గడ్డం లావణ్య అనే మహిళ గురువారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. స్థానికుడు గడ్డం వెంకటేశ్వర గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ అధికారులు

మందమర్రి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
మండలం సారంగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ సందర్శించారు. గురువారం మండల వ్యవసాయ అధికారి కిరణ్మయితో కలిసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు వరి పొలంలో బాగా ఆరిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని, వరి ఆకులు పూర్తి స్థాయి పసుపు, ఎరుపు రంగు కలగలిసిన రంగులోకి మారినప్పుడు బాగా ఆరినట్లు గుర్తించి కోతలు చేపట్టాలని సూచించారు. వరి కోతల సమయంలో గింజల్లో తేమ శాతం 14 నుంచి 17 శాతం ఉండే విధంగా చూసుకోవాలని, హార్వెస్టర్ ఫ్యాన్ బ్లోయర్ వేగం 18 నుంచి 20 ఉంచినట్లైతే తాలు, తప్పు, పొల్లు లేని నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చని, తద్వారా మద్దతు ధర లభిస్తుందన్నారు. ధాన్యం పూర్తిగా ఆరిన తరువాతే రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చే ముందు ప్రతి రైతు ఏఈఓ వద్ద పంట సాగు వివరాలను పోల్చి చూసుకోవాలని సరిపడా వివరాలు కొనుగోలు కేంద్రం వద్ద అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు, రైతులు ఫిరోజ్, ఎగుడ రాయమల్లు, లింగా రెడ్డి, గోస్‌లు పాల్గొన్నారు.



# రబింద్ర పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ముధోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
ముధోల్ కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో సారవిశ్వం ఎడ్యుటెక్ హైదరాబాద్ వారు నిర్వహించిన అబాకస్ పోటీలలో రబిం ద్ర విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈ పాఠశాలలోని 24 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా 12 మందికి బంగారు పతకా లు, 12 మంది విద్యార్థులు రజత పతకాలు సాధించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రబింద్ర పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూవిద్యార్థులు అబాకస్ లో అత్యధికంగా పథకాలు సాధించడం గర్వకారణమని, విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి పాఠశాల ఎల్లప్పుడు కృషి చేస్తుందని, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడమే మా ధ్యేయమని అన్నారు. విద్యార్థులను అభినందించారు. పథకాలు, ప్రశంస పత్రాలను అందజేశారు. విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులకు, విశ్వం ఎడ్యుటెక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 'రాజీవ్ యువ వికాసం'లో జర్నలిస్టులకు లబ్ధిచేకూర్చాలి



బెల్లంపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంను బెల్లంపల్లి నియోజకవర్గ జర్నలిస్టులకు అమలు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు గురువారం టీఎస్‌జేయు ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అనేకమంది పేద మధ్య తరగతికి చెందిన జర్నలిస్టులు వున్నారని ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలకు అర్హులు అయినప్పటికీ ఎలాంటి లబ్ధి చేకూరడం లేదని దీంతో జర్నలిస్టు కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల రాజీవ్ యువ వికాసం పథకంను జర్నలిస్టులకు ఖచ్చితంగా లబ్ధి చేకూరేలా చెయ్యాలని టీఎస్‌జేయు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజు పటేల్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ లు ఎమ్మెల్యే వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. బెల్లంపల్లి నియోజకవర్గ జర్నలిస్టుల బాధలు తనకు తెలుసునని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి చేకూరేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని టీఎస్‌జేయు ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# ఛలో వరంగల్ విజయవంతం చేయాలి



మందమర్రి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
ఈనెల 27న జరిగే ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 4వ వార్డ్ ప్రాణహిత కాలనీలో ఛలో వరంగల్ వాల్ పోస్టర్లు అంటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రజతోత్సవ సభలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ రజతోత్సవ సభకు ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, 4వ వార్డు ప్రాణహిత కాలనీ వార్డు ఇంచార్జ్ తోట సురేందర్, యువ నాయకులు బట్టు రాజ్ కుమార్, వార్డు అధ్యక్షుడు సట్టు పోషం, నాయకులు రాజశేఖర్, బండారు సూరి బాబు, మద్ది శంకర్, పంజాల ఈశ్వర్, బర్ల సదానందం, తోట రాజిరెడ్డి, కోరబోయిన లక్ష్మణ్, కూడల తిరుపతి, బబ్బర మల్లేష్, శివ నాయక్, పూసల ఓదెలు, మొగురం శ్రీనివాస్, శేఖర్ యాదవ్, తోగరి లింగమూర్తి, యువ నాయకులు, ఎండి ముస్తఫా, అందె శ్రీకాంత్, పంబాల రవి, నరసయ్య, మహిళా నాయకురాలు, అక్కం సత్యవతి, పోషక్క, సఖి నాఖి, అంజలి, సునీత, సోషల్ మీడియా ఇంచార్జి సీపెల్లి సాగర్, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల చెరువు
# పరిరక్షణకు వినతి

లక్షెట్టిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
ఇటిక్యాల చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల హద్దులు నిర్ణయించి చెరువును పరిరక్షించాలని గురువారం మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ కు చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి మాట్లాడుతూ.. ఈ చెరువుపై సుమారుగా 500 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, ఇప్పటికీ నలుగురు కలెక్టర్లు మారిన మాకు న్యాయం చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజులు గడిచే కొద్ది చెరువు మాయమయ్యేలా ఉందని న్యాయం జరిగేలా చూడాలి కోరారు. కలెక్టర్ స్పందిస్తూ.. చాలా రోజులుగా మా నోటీసులో ఉంది. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో తో కూడా చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నాను. సాధ్యమైనంత వరకు అన్ని విధాలా మీకు న్యాయం జరిగేలా చూస్తాను. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఎఫ్ టీ ఎల్ హద్దులు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

బెజ్జూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)
అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సిర్పూర్ సిడిపిఓ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పాపన్నపేట 1,2 అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తూ ఉండాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకునే ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్. పీ జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రవీణ్, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, సూపర్వైజర్ కరుణ, తదితరులు పాల్గొన్నారు.





### రిమాండ్‌కు తరలించిన నిందితుడు

# చికిత్స పొందూ మృతి

**జైలర్ నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ - ముథోల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన**





**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
ఇటీవల ఓ కేసు విషయమై ముథోల్ మండల కేంద్రానికి చెందిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా అందులో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం... నిర్మల్ జిల్లా ముథోల్ మండల కేంద్రానికి చెందిన నలుగురు ఓ కేసు విషయంలో ఫిబ్రవరిలో అరెస్ట్ కాగా, వీరిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కొన్ని రోజులుగా బెయిల్ కోసం ప్రయత్నించిన నిందితులకు బెయిల్ అందలేదనీ వాపోయారు. అయితే ఈ నెల 14వ తేదీన నిందితులలో ఒక్కరైన సిందే సాయినాథ్ (32) ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సాయినాథ్ మృతి చెందాడని పేర్కొన్నారు. జైలర్ నిర్లక్ష్యం తోనే నిందితుడు షిందే సాయినాథ్ ఆరోగ్యం విషమించి అనుమానస్పదంలో మృతి చెందాడని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. అన్యాయంగా సాయినాథ్‌ని జైలు జైలర్, పోలీసులు పొట్టన పెట్టుకున్నారని గురువారం కుటుంబ సభ్యులు, బంధువులు ముథోల్ పోలీస్ స్టేషన్ ముందు బైఠా యించి ఆందోళన చేపట్టారు. మృతికి కారణం అయిన జైలర్‌ను సస్పెండ్ చేయాలని, మృతుడి భార్యకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించి, పిల్లలిద్దరిపై డబ్బులు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశా రు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. దీంతో ముథోల్ సిఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ జోక్యం చేసుకొని చట్ట పరంగా జ్యుడీషియల్ దర్యాప్తు కొనసాగుతుందన్నారు.



## సిబ్బంది సమయపాలన పాటించాలి: డీఎంహెచ్‌ఓ

**తలమడుగు, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
తలమడుగు, తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను, స్టాక్ రికార్డులను డిఎంహెచ్ఓ పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని వడదెబ్బ బాధితులకు సకాలంలో చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**తాంసి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
జామిడి గ్రామానికి చెందిన దేవమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది. బాధిత కుటుంబాన్ని గురువారం సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి పరామర్శించారు. ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు నెలకు సరిపడా సరుకులు అందజేశారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**కన్నెపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు ఉన్నాయన్న సమాచారంతో గురువారం అనుమానితుల ఇళ్ళను ఎస్సై గంగారం తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుందని రైతులకు వివరించారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏ గ్రామంలో అయినా నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన, కొన్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు.

### తల్వార్లతో సోషల్ మీడియాలో

# పోస్ట్ పెట్టిన ఇద్దరు యువకులపై కేసు



**ఇచ్చోడ, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా తల్వార్లతో ఫోటోలు దిగి వాట్సాప్‌లో స్టేటస్ గాని సోషల్ మీడియాలో గాని పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఇచ్చోడ సిఐ భీమేష్ హెచ్చరించారు. బుధవారం రాత్రి మహంకాళి ఆలయం వద్ద మండల కేంద్రానికి చెందిన సునీల్, తరుణ్ అనే వ్యక్తుల పుట్టినరోజు వేడుక సందర్భంగా నరేష్ మరియు ముండే వెంకట్ అనే వ్యక్తులు తల్వార్లతో ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందని సిఐ అన్నారు. తల్వార్లతో దిగిన ఫోటోలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయని అందుకే వీరుపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో వీరిద్దరిపై క్రైమ్ నెంబర్ 64/25తో సెక్షన్ 25(1)ఆమ్స్ యాక్ట్ 351(2)బిఎన్ఎస్,67 ఆఫ్ ఐటి యాక్ట్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరిద్దరూ తల్వార్లతో ఫోటోలు దిగి వాట్సాప్ నందు స్టేటస్ పెట్టుకుని ప్రజలకు భయభ్రాంతులకు గురి చేశారని వచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి దుశ్చర్యలను ఎవరైనా పుట్టినరోజు వేడుకల్లో పెళ్లి బరత్‌లో కత్తులతో ప్రదర్శన లేదా ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చర్యలు తీసుకుని కేసు నమోదు చేస్తామన్నారు.



## దేశీదారు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని లింగుగూడ గ్రామంలో అక్రమంగా మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన దేశీదారును విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ సీఐ రేండ్ల విజేందర్ తెలియజేశారు. ఈనెల 16న రాత్రి ఆదిలాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కు తరలించిన వారి వివరాలను వెల్లడించారు. లింగ గూడ గ్రామానికి చెందిన ఆత్రం దేవరావుతో పాటు టేకం బర్కత్ రావులు రూ.10 వేల విలువ చేసే 90 మిల్లీ లీటర్ల పరిమాణం గల 280 దేశీదారు మద్యం సీసాలను మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చారన్నారు. వీటిని లింగగూడెం గ్రామంలో రాత్రి విక్రయిస్తున్న సమయంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారని తెలియజేశారు. సదరు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది హనుమంతు శ్రీధర్ పాల్గొన్నారు. కాగా ఎవరైనా దేశీదారు లేదా నాటు సారా విక్రయాలు చేసినట్లయితే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రైన్ల విజేందర్ తెలిపారు.

# భూ భారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం



- నూతన ఆర్ఓఆర్ చట్టంతో నిజమైన భూమి యజమానికి న్యాయం జరుగుతుంది..
- తప్పుల సవరణకు అవకాశం
- భూభారతిపై అధికారులకు అవగాహన ఉండాలి
- కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**వాంకిడి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్,ఆర్డిఓ లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా హక్కులు, భూ సమస్యలుసత్వర పరిష్కారం జరుగుతాయని తెలిపారు. భూభా రతి చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుంద ని, ఈ చట్టం వల్ల నిజమైన భూమి యజమానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభు త్వం తీసుకు వచ్చిందని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూ సమస్యల పరిష్కారంలో అప్పీల్ వ్యవ స్థ ఉందని తెలిపారు. తహసీల్దార్ జారీ చేసి న ఆర్డర్‌పై ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీవో జారీ చేసిన ఆర్డర్‌పై కలెక్టర్‌కు అప్పీ లు చేసుకునే వెసులుబాటు తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ధరణి పోర్టల్‌లో ఈ అవకాశం లేదని, విరాసత్ పట్టా మార్పి డిపై సంబంధిత పట్టాదారు లకు నోటీసులు జారీ చేసే విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. కొనుగోలు, దానం, తనఖా, పాలు పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులలో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని, ఈ ప్రక్రియ ఒకేరోజులో పూర్తి అయ్యే విధంగా చట్టంలో పొందుపరిచారని తెలిపారు. భూభారతిలో చాలా సులభమైన మాడ్యూల్ తీసుకురావడం జరిగిందని, ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని, భూభారతి చట్టంలోని హక్కులు, అంశాలపై ప్రతి రైతు, అధికారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యుడైస్ సర్వేను పరిశీలించిన డీఈవో

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**
యుడైస్ సర్వే పర్యవేక్షణలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి ప్రాథమిక, ఉన్నత పాఠశాలను డీఈఓ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. రెండు పాఠశాలల యుడైస్ వివరాలు ప్లానింగ్ కోఆర్డినేటర్ జె నారాయణతో కలిసి పరిశీలించారు. వర్షం నీరు వృథా పోకుండా ఇంకుడుగుంట త్రవ్వించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యాలు వాడుకలో ఉండేలా చూడాలని, అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు.



# ప్రజలను భయపెట్టేలా పోస్టులు
# ఆదిలాబాద్‌లో ముగ్గురిపై కేసు నమోదు



## సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడితే చట్ట రీత్యా చర్యలు తప్పవు సీఐ కరుణాకర్ రావు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా 'నేరస్తులకు అనుకూలంగా నేరం చేస్తాం..' అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురు యువకులపై కేసు నమోదైంది. ఈ ఘటనల తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది. టూ టౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 24న ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్ వద్ద జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితులైన గోల్డెన్ కార్తీక్, సిద్ధూ, సాయిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో కొత్తూరి సాయివర్ధన్, కావలే ఆశీష్, కొచ్చాడె నీలేష్లు ఆ హత్య గురించి 307 అయిపోయింది.. నా పవర్ 302..' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరికి వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయిందన్నారు. వీరిపై గంజాయి కేసు కూడా నమోదు చేశామన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలను
## పరిశీలించిన డీపీఓ

**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కుంటాల మండలం విట్టపూర్ గ్రామంలో డీపీఓ శ్రీనివాస్ మండల ప్రజా పరిషత్ అధికారులతో కలిసి గురువారం సందర్శించారు. లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏపీఓ నవీన్, పంచాయతీ కార్యదర్శి ఉత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**బోథ్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాడవి జల్లు(60) ఇచ్చోడలో బిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి ఆకస్మాతుగా చనిపోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. మృతున్ని తీసుకు వెళ్లడానికి ఎవరు రాకపోవడం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ, ఆదివాసీ నేతల ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేసి, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాసం అనిల్ కుమార్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప నగేష్, ఇచ్చోడ మండల వైస్ ఎంపీపీ కోడప జైలజ, జ్ఞానేశ్వర్, కొత్తూరు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్
## ఫోన్లను బాధితులకు అందజేత



**కౌటాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సెల్‌పోన్ యజమానులు తమ ఫోన్లు ఎక్కడో పడిపోయాయని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీసులు సీఈఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్లను గురువారం ఎస్ఐ ఎన్ మధుకర్, సిఐ ముత్యం రమేష్ బాధితులకు అందజేశారు.

## నవోదయ పాఠశాలకు స్థల పరిశీలన

**భీంపూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండలం గుంజాల గ్రామ శివారులో గురువారం నవోదయ స్కూల్ ఏర్పాటుకు ఆదిలాబాద్ రాజర్షి షా స్థలాన్నిఅధికారులతోకలిసి పరిశీలించారు.



## ఐఎన్టిఎస్ఓ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



**మంచిర్యాల, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్టిఎస్ఓ పరీక్షలో పట్టణంలోని లక్ష్మీనగర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ అయూబ్ తెలిపారు. హర్షిత్ రావు ట్యాబ్, జిడ్డిగి అక్షిత స్మార్ట్ వాచ్ గెలుచుకోగా 50 మంది విద్యార్థులు వివిధ బహుమతులు గెలుచుకున్నారన్నారు. గురువారం స్కూల్‌లో అభినందన సభలో ఏజీఎం అరవింద్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కోఆర్డినేటర్లు నాగరాజు, జయశ్రీ, ఇంచార్జ్‌లు ప్రియాంక, అనగమత, నాసా ఇంచార్జ్ స్వాతి, ప్రియాంక విద్యార్థులకు బహుమతులు, పతకాలు అందజేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి తీగలు చోరీ

**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా భైంసా మండలం గుండెగాం రహదారిలో గల మహాగాం(బి) గ్రామానికి చెందిన కుంటాల కిషన్ వ్యవసాయ క్షేత్రంలో గుర్తు తెలియని దుండగులు 11 కెవి ట్రాన్స్ఫరన్నీ పగలగొట్టి, అందులో ఉన్న కాపర్ తీగలను కేబుల్ వైర్లను దొంగిలించారు. గురువారం ఉదయం వేళలో పంట క్షేత్రనికి వెళ్లిన రైతు ట్రాన్స్‌ఫార్మర్ పక్కకు పడేసి ఉండడాన్ని చూసి, గ్రామస్తులకు సమాచారం అందించారు. దాదాపు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని రైతు వాపోతున్నారు. దుండగులు చేసిన ఈ పనితో ప్రస్తుతం పంటకు నీరు లేక ఎండిపోయే పరిస్థితి వస్తుందని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.





## కాంగ్రెస్ నేతల సంబరాలు

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకొని తీసుకొచ్చిన భూభారతి చట్టం అమలులోకి వచ్చిన సందర్భంగా నిర్మల్‌లో కాంగ్రెస్ జైనులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మౌలానా ఆజాద్ చౌరస్తాలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, ముఖ్యమంత్రి ఇతర నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి నినాదాలు చేశారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల
## సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, మచ్చ రాజేష్ తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**కుభీర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

వరంగల్‌లో ఈనెల27న తల పెట్టిన రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని కోరుతూ ముధోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలక నాయకలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపు ఇచ్చారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్నిలా అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కుభీర్‌లో గురువారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. దింతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదే విదంగా రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాపి కూడా రైతులకు మభ్యపెట్టాలని చూస్తున్నారు. దీంతో ముధోల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల ప్రజలు రైతులు బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్నిలా అనిల్ పిఏసిఎస్ చైర్మన్ రేకుల గంగా చరణ్ ఉద్యమ కారులు పీరాజీ, బాబు, గాడేకర్ రమేష్, దత్తు జీవన్ పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కళాశాలతో పాటు విద్యారంగ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ సైన్సెస్ కళాశాలలో క్రీడా సాంస్కృతిక వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉన్నత స్థానాల కు చేరుకోవడానికి నిరంతర ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచ్చి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్రామ్ అంత ర్వేది, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్ సాంస్కృతిక సమన్వయకర్త సంతోష్ కుమార్, అధ్యాపకులు శ్రావణి, జ్యోత్స్న రమాకాంత్, చక్రవర్తి, మంజుల, అష్రఫ్ అలీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



# విద్యార్థులు పోటీపడే తత్వాన్ని అలవర్చుకోవాలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే తత్వాన్ని అలవర్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు. గురువారం ఉట్నూర్ మండల కేం ద్రంలో నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్చరల్, స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈమేర కు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ... విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాల వైపు నడవాలని పేర్కొన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ మనోహర్, డిగ్రీ కళాశా ల ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ రాణి, డాక్టర్ అనిత, షేక్ ముజీబ్, స్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పోడు రైతులను అటవీ అధికారులు వేధిస్తున్నారు

### అటవీ శాఖ మంత్రికి ఫిర్యాదు చేసిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పోడు రైతులను అటవీ అధికారులు వేధిస్తున్నారని సి ర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఫిర్యాదు చేశారు. గురువారం సచివాలయంలో మంత్రి ని కలిసి కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోడు రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు.అటవీ అధికారులు పోడు రైతులను బెదిరింపులకు గురిచేసి వారి జీవన ఆధారాన్ని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కి వివరించారు.స్పందించినమంత్రి వెంటనే ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డోబ్రియల్‌కు ఆదేశాలిస్తూ అటవీ అధికారులు పోడు రైతులను ఇబ్బంది పెట్టవ ద్దని ఆదేశించారు. తునికాకు సేకరణను కూడా అటవీ అధికారులు అడ్డుకొని గిరిజనులకు జీవనోపాధి లేకుం డా చేస్తున్నారని, తునికాకు సేకరణను నిర్వి ఘ్నంగా కొనసాగించే ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.

## ప్రతీ స్కూల్లో మరుగుదొడ్లు వాడకంలో ఉండాలి

### పాఠశాల తనిఖీల్లో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం



**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సౌచాలయాలువాడుకలో ఉండేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి అ న్నారు. అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు చేసుకోవాలని సూచించారు. యుడైస్ సర్వే పర్యవేక్షణలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలిలో ని ప్ర భుత్వ పాఠశాలను సందర్శించారు. రెండు పాఠశాలల యుడైస్ వివరాలు పరిశీలించారు. వర్షం నీరు హృదా పోకుండా ఇంకుడుగుంత తవ్వించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పింకిష్ ఫౌండేషన్ అం దించిన నాప్కిన్ పాడ్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ నారాయణ, ఎంఇఓ కంటే నర్సయ్యా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ట్రైనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ అధ్యక్షుడికి సన్మానం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కొట్నాక విజయ్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్స పోచయ్యలను గురువారం జిల్లా కేం ద్రంలోని తన నివాసంలో మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు శాలు వాతో సన్మానించారు. ఆదివాసుల హక్కుల కోసం పోరా టాలు చేసిన ఘనత వీరికి దక్కుతుందన్నారు. కార్యక్ర మంలో నాయకులు పెంటయ్య, ప్రసాద్, జయరాజ్, వెంకన్న, అడ్వకేట్ మురళి గౌడ్, శ్రీకాంత్ ఉన్నారు.

## పుస్తకాల గోదాంను తనిఖీ చేసిన డీఈఓ



**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన పాఠ్యపుస్తకాలను నిల్వ ఉంచిన గోదాంను డీఈఓ శ్రీనివాస్ రెడ్డి గురు వారం తనిఖీ చేశారు. జిల్లాకు ఎన్ని పుస్తకాలు కావాలి మనకు ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయో.. పాఠ్య పుస్త కాల మేనేజర్ సత్యనారాయణను అడిగి తెలుసుకొని ఆరా తీశారు. గోదాంలో నిల్వ ఉంచిన పుస్తకాల కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. డీఈఓ వెంట సీసీ రాజేశ్వర్ ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి భూభారతి



### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్సెట్టిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యలను పరిష్కరించి ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఉండేందుకే భూభారతీ చట్టాన్ని ప్రభుత్వం తీసుక వచ్చిందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. లక్సెట్టిపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో గురువారం రైతు వేదిక లో భూభా రతీ నూతన చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ ఆర్డీవో శ్రీని వాస్‌రావు హాజరై అవగాహన కల్పిం చారు. కలెక్టర్ మా ట్లాడుతూ ధరణి పోర్టల్ స్థానం లో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతీ నూతన ఆర్వో ఆర్ చట్టం తీసుకవచ్చిందన్నారు. ఈ చట్టంతో ఒకే రోజు రిజిస్ట్రేషన్‌తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పి స్తున్నట్లు ఆయన వివరించారు. రిజిస్ట్రేషన్ మ్యుటే షన్ సంబంధించిన భూమి సర్వే చేసి మ్యాప్ త యారు చేస్తారని పేర్కొన్నారు. తహసీల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యూటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యూటేషన్ కోసం తిరగడం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకో వడం ఉండదన్నారు. రికార్డుల్లో తప్పులు సవరణకు అవ కాశం ఉంటుందన్నారు. పెండింగ్‌లో సాదా బైనామా దరఖా స్తులను పరిష్కరించడం కోసం ఈచట్టం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. వారసత్వంగా వ చ్చిన భూములకు విరా సత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేపట్టి భూమి హక్కులు ఏవిధంగా సంక్రమించినా, ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని నిర్ణీత గడువులో పరిష్కరిస్తామన్నా రు. వచ్చేజూన్ నుంచి పూర్తి స్థా యిలో రాష్ట్ర వ్యాప్తంగా అమ లు చేయనున్నట్లు తె లిపారు. అనంతరం లక్సెట్టిపేటలో నూత నంగా నిర్మి స్తున్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. విద్యారంగ అభి వృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చే స్తుందన్నారు. ఈక్రమంలో నిర్మాణ పనులను వేగ వంతం చేసి నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపిడివో సరోజ, నాయకులు, రైతులున్నారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలి

**జైపూర్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగు నీటి సరఫరాలో అంత రాయం లేకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధి కారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురువారం మం డలంలోని మిట్టపల్లి, కాన్కూర్, ముదిగుంట, గంగిపెల్లి, షెట్‌పల్లి గ్రామపంచాయతీల్లో పర్యటిం చారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీల రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. నర్స రీలను పరిశీలించి మొక్కలు వంద శాతం పెరిగేలా చర్య లు తీసుకోవాలని, ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పోయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు చలివేంద్రాల ను అందుబాటులో ఉంచాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే వా రిపై చర్యలుంటాయన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, పంచాయతీ కార్యదర్శులు సాయికిరణ్ ఉన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**వేమనపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

వేమనపల్లి మండలంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం ప్రారంభించా రు. 16వ తేదీ నుండి వచ్చే నెల 14 వరకు కొనసాగు తుందని పశు వైద్యాధికారులు డాక్టర్ పవన్, సుప్రియ తెలిపారు. గురువారం టీకాలు వేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రా మాల్లో టీకాలు వేయడం జరుగుతుందన్నారు.



## టేకు కలప స్వాధీనం...

**సిరికొండ, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో ఓ వ్యక్తి ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వచేసిన టేకు కలపను అట వీశాఖ అధికారులు గురువారం స్వాధీనం చేసుకు న్నారు. కేటీఆర్ రేంజ్ మండల ఎఫ్ ఆర్ ఓ నాగవత్ స్వామి ఆదేశాల మేరకు సిరికొండలో ఓ వ్యక్తి ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను తని ఖీ చేయగా కలప ఉండడంతో కలపను స్వాధీనం చేసుకున్న టేకు దుంగలను అటవీశాఖ కార్యాలయా నికి తరలించినట్లు తెలిపారు.

## పిచ్చికుక్క స్వైర విహారం...

**మామడ, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పిచ్చికుక్క దాడిలో 8 మందికి గాయాలైన ఘటన మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పిచ్చి కుక్క వీధుల వెంట తిరుగుతూ నడుచు కుంటూ వెళుతున్న వారిపై వెంటపడి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.

## పోష్టికాహారంతోనే ఆరోగ్యం

**లక్సెట్టిపేట, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

పోష్టికాహారంతోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ఆరో గ్యకరమైన జీవనశైలిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిం చి ఆ లోపాలను అరికట్టాలని జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారిణి రాజేశ్వరి, లక్సెట్టిపేట ఐసీడీఎస్ సీడీపీవో రేష్మలు సూచించారు. పోషణ పక్వాడ్ పక్షోత్సవాల సం దర్భంగా పోషక అభియాన్‌ను లక్సెట్టిపేట మండలం సూ రారం రైతు వేదికలో గురువారం లక్సెట్టిపేట ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు, గర్భిణులకు పోష కాహారం, సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షర భ్యాసం చేయించారు. వా రు మాట్లాడుతూ మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకుకూరలు, చిరుధాన్యాలు, పండ్లు తీసుకోవాలన్నారు.




# థ్రిల్ పంచిన ఓదెల 2



ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వే స్టేషన్'కు సీక్వెల్‌గా 'ఓదెల 2' వస్తుంది అనగానే ఈ సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి నెలకొంది. శివశక్తిగా తమన్నా లుక్ విడుదల చేసినప్పట్నుంచీ సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. దర్శకుడు సంపత్ నంది రచన అందించడంతో పాటు ఈ సినిమా నిర్మాణంలో కూడా భాగం అవ్వడం, 'కాంతారా' ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్నందించడం మరీ ముఖ్యంగా నిర్మాత మధు చేసిన ప్రమోషన్స్ సినిమాకు మంచి బజ్‌ని తీసుకొచ్చాయి. మరి అందరి అంచనాలనూ 'ఓదెల 2' అందుకుందా? తొలిపార్ట్ విజయాన్ని ఈ రెండో పార్ట్ కూడా కొనసాగించిందా? అనే విషయాలు రివ్యూలో తెలుసుకుందాం.

## కథ

ఊళ్లో ఆడవాళ్ల ఉసురు పోసుకుంటున్నాడన్న విషయం తెలిసి, భర్త తిరుపతి(వశిష్ట సింహా)ని భార్య రాధ(హెబ్బాపటేల్) నరికి చంపి అతని తలతో పాటు పోలీస్టేషన్‌కి వెళ్లి లొంగిపోవడంతో 'ఓదెల రైల్వేస్టేషన్' కథ ముగిసింది. రాధ జైలుకు వెళ్లింది. తిరుపతి శవానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. బాడీని ఇంట్లోవారికి అందజేశారు. తిరుపతి శవాన్ని ఊళ్లోకి తీసుకొచ్చారు. ఊళ్లోజనం ఉసురు పోసుకున్నాడన్న కసితో ఊళ్లో వారెవరూ తిరుపతి శవాన్ని చూడ్డానికి కూడా రాలేదు. అతని ఆత్మని కూడా శిక్షించాలని నిర్ణయించుకుంటారు. ఊరి పూజారి సలహా మేరకు అతని శవాన్ని నిలువనా నిల బెట్టి, అతని శరీరాన్ని కోడి నెత్తురుతో తడిపి, ఊళ్లో జనం గోళ్లు మూటగట్టి.. ఆ మూటతో సహా అతన్ని పాతిపెడతారు. అలా నిలువునా పాతిపెడితే అతని ఆత్మకు శాంతి క్షోభకు గురి అవుతుందని వారి నమ్మకం. ఊరి జనం చేసిన పనివల్ల తిరుపతి ఆత్మ నిజంగానే క్షోభ చెందుతుంది. ఆ బాధ కాస్తా పగగా మారుతుంది. తను దెయ్యంగా మారతాడు. ఊర్లో కొత్తగా పెళ్లయిన జంటల్నీ టార్గెట్ చేసి, భయంకరంగా చంపతుంటాడు. వేరేవాళ్ల శరీరాల్లోకి ప్రవేశించి వారి ద్వారా తన కార్యాన్ని పూర్తి చేస్తుంటాడు. ఈ చర్యలవల్ల అమాయకులు బలైపోతుంటారు. అలాంటి సమయంలో తరుణోపాయం కోసం ఊరి జనం జైల్లో ఉన్నరాధను కలుస్తారు. 'వాడ్ని చంపింది నువ్వే. ఇప్పుడు కాపాడాల్సింది నువ్వే' అని ప్రాధేయపడటంతో రాధ తన అక్క భైరవి (తమన్నా) గురించి ఊరు జనాలకు చెబుతుంది. ఈ దెయ్యం ఆటకట్టించే శక్తి భైరవికి మాత్రమే ఉందని రాధ ఊరి జనాలకు చెప్పడంతో ఊరిజనం భైరవిని వెతికే ప్రయత్నాలు మొదలు పెడతారు. తన జీవితాన్ని శివుడికే అంకితం చేసిన నాగ సాధు భైరవి. మరి భైరవిని ఊరుజనం ఎలా చేరారు? ఊరికి పట్టిన పీడను భైరవి ఎలా వదిలించింది? ఈ క్రమంలో క్షుద్రశక్తితో భైరవి చేసిన పోరాటం ఏంటి? అనేదే మిగతా కథ

## విశ్లేషణ

సూపర్ నాచురల్ థ్రిల్లర్ సినిమాలంటే లాజిక్కులు వెతకనక్కర్లా. సినిమాను ఆసక్తికరంగా తీస్తే చాలు సినిమా హిట్. గతంలో చాలా సినిమాలు అందుకు ఉదాహరణ. ఈ సినిమా కథ విషయానికొస్తే.. ఇందులో కొత్తదనం ఏమాత్రం లేదు. రచయిత, దర్శకత్వ పర్యవేక్షకుడైన సంపత్ నంది చెప్పినట్టు 'ఆత్మ వర్సెస్ పరమాత్మ' అంతే ఈ సినిమా. ఈ పాయింట్ తో తెలుగుతెరపై లెక్కకు మించిన కథలొచ్చాయి. విజయాలను కూడా అందుకున్నాయి. ఇలాంటి సినిమాల్లో క్లైమాక్స్ ఏంటో ఆడియన్స్ కి తెలుసు. ఆ తెలిసిన విషయాన్ని కొత్తగా చూపిస్తే సినిమా గట్టెక్కినట్టే. ఈ విషయంలో దర్శకుడు అశోక్ తేజా కొంతమేర సక్సెస్ అయ్యాడు. ఫస్ట్ షాట్ నుంచే కథపై ఆసక్తిని కలిగించాడు. ప్రథమార్ధం అంతా 'అరుంధతి' సినిమాను గుర్తు చేస్తుంది. అందులో పశుపతిని అరుంధతి సమాధి చేసినట్టుగానే ఇందులో తిరుపతిని ఊరిజనం సమాధి చేస్తారు. అందులో పశుపతి ఉగ్ర భూతంగా మారినట్టుగానే ఇందులోనూ తిరుపతి దెయ్యంగా మారతాడు. అందులో షయాజీ షిండే పాత్రను గుర్తు చేసేలా ఇందులో మురళీశర్మ పాత్ర కనిపించింది. భైరవి పాత్ర ఎంటరైనప్పట్నుంచీ కథ మరో మలుపు తీసుకుంది. అక్కడ్నుంచీ తిరుపతి ఆత్మ, భైరవి మధ్య జరిగే సంఘటనలు ఆడియెన్స్‌కి గూజ్‌బంప్స్ తెప్పిస్తాయి. ఓ దశలో తిరుపతి ఆత్మను భైరవి ప్రతిఘటించలేని పరిస్థితి రావడం, తిరుపతి ఆత్మ విశృంఖలత్వం.. ఇవన్నీ ఉత్కంఠకు గురిచేస్తాయి. అయితే.. పతాక సన్నివేశం మాత్రం అనుకున్న స్థాయిలో అనిపించలేదని చెప్పొచ్చు



## నటీనటులు పనితీరు

ఇందులో దెయ్యంగా మారిన తిరుపతి పాత్రను వశిష్ట ఎన్.సింహా నటించాడు. 'అరుంధతి'లో పశుపతి స్థాయిలో ఆ పాత్రను సంపత్ నంది డిజైన్ చేశారు. ఆ స్థాయి పర్‌ఫార్మెన్స్‌ని మాత్రం వశిష్ట ఎన్.సింహా ఇవ్వలేకపోయాడని చెప్పొచ్చు. అయితే తన స్థాయికి గొప్పగానే నటించాడు. నాగసాధు భైరవిగా తమన్నా చాలా బాగా నటించింది. ఆమె పాత్రను లేడీ అఖండ అనొచ్చు. ఓ విధంగా 'అఖండ'లో బాలకృష్ణ పాత్రను ప్రేరణగా తీసుకొని ఆ పాత్రను డిజైన్ చేశారా అనిపిస్తుంది. కొన్ని సంభాషణలు కూడా 'అఖండ'ను గుర్తుకు తెస్తాయి. తమన్నా కూడా చాలా కష్టపడి నటించింది. ఆమె ఆహార్యం కూడా బావుంది. హెబ్బా పటేల్ అభినయానికి ఆస్కారమున్న మంచి పాత్ర చేసింది. ఉన్నంతలో తను కూడా బాగా చేసింది. మిగతా నటీనటులంతా పరిధిమేర తమ పాత్రకు రక్తికట్టించారు.



## సాంకేతికంగా

సంపత్ నంది రాసుకుంది పాత కథే. కథనం మాత్రం బావుంది. సంభాషణలు కూడా బాగా రాసుకున్నారు. దర్శకుడు క్లైమాక్స్ విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడితే బావుండేది అనిపించింది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం నేపథ్య సంగీతం బావుంది. పాటలైతే అంత గొప్పగా ఏం లేవు. కెమెరా వర్క్, ఎడిటింగ్ కూడా బావుంది. మొత్తం సూపర్ నాచురల్ థ్రిల్లర్స్ ఇష్టపడే వాళ్లకు 'ఓదెల 2' నచ్చొచ్చు.





# ఘనంగా నటి అభినయ వివాహం



బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన 'ముక్తి అమ్మన్' అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి 'మార్క్ ఆంటోనీ' అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్ తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.



# నాగ చైతన్యతో జతకట్టనున్న మీనాక్షి చౌదరి

హీరో అక్కినేని నాగచైతన్య 'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నది. ప్రస్తుతం ఆయన 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో ఎన్సీ-24 అనే మూవీలో నటించనున్నాడు. అయితే దీనిని సుకుమార్ రైటింగ్స్ తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ మిథికల్ యాక్షన్ థ్రిల్లర్‌లో చైతన్య మునుపెన్నడూ చేయని డిఫరెంట్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ఓ న్యూస్ నెట్టింట వైరల్‌గా మారింది. నాగ చైతన్య సరసన ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్లు సమాచారం. అలాగే హీరో, హీరోయిన్స్ మధ్య జరిగే సన్నివేశాలకు సంబంధించిన షూటింగ్ కూడా స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది. మరి ఈ ఇద్దరి కాంబోలో మూవీ వస్తుంది అంటే ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతూ ఈ సారి బొమ్మ బ్లాకు బస్టరే అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# తారక్ అద్భుతమైన నటుడు

తారక్ ను రాజమౌళి అమితంగా ఇష్టపడతారు. సమయం వచ్చినప్పుడల్లా తారక్ ను పొగడటానికి రాజమౌళి ఏమాత్రం సందేహించరు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ ను రాజమౌళి మరోసారి ఆకాశానికి ఎత్తేశారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్ లో విడుదల కాబోతోంది. ఈ డాక్యుమెంటరీ ప్రచారంలో భాగంగా జపాన్ కు వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ తారక్ పై ప్రశంసలు జల్లు కురిపించారు. 'కొమురం భీముడో' వంటి కష్టమైన పాటను చిత్రీకరించడం ఎన్టీఆర్ వల్లే తనకు సులభమయిందని రాజమౌళి చెప్పారు. ఆ పాటలో తారక్ నటన నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని అన్నారు. శరీరంలోని అణువణువులో తారక్ హావభావాలను పలికించాడని కితాబునిచ్చారు. తారక్ అద్భుతమైన నటుడని ప్రశంసించారు. ఆ పాట వెనుక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉందన్నారు. తారక్ బాలీవుడ్ లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న 'వార్-2' సినిమాలో తారక్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో కియారా అద్వానీ కథానాయిక. ఆగస్ట్ 14న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.



## అఘోరీ కోసం పోలీసుల వేట..!



అఘోరీ, శ్రీవర్షిణి వ్యవహారం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. వీరిద్దరూ మ్యారేజ్ చేసుకున్నప్పటి నుంచి మరింత సంచలనంగా మారారు. వర్షిణీ మెడలో మూడోసారి తాళికట్టిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. దీంతో అఘోరీ, శ్రీవర్షిణిలపై కొందరు ట్రాన్స్ జెండర్లు విరుచుకుపడుతున్నారు. వాడు అఘోరీ కాదని.. వాడొక మోసగాడని అం టున్నారు. అంతేకాకుండా అఘోరీ తన మొదటి భర్త అని రాధ అనే మహిళ మీడియా ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అఘోరీ, వర్షి ణిల వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచల నంగా మారింది. వారిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదయ్యాయి. ట్రాన్స్ జెండర్లు సైతం శామీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో అఘోరీని అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే తనను అరెస్టు చేసే అవకాశం ఉందని తెలుసుకున్న శ్రీవర్షిణి, అఘోరీ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. వారి ఫోన్లు స్విచ్చాఫ్ వస్తున్నాయి. మొన్నటి (బుధవారం) నుంచి కూడా వారిద్దరి ఫోన్లు అందుబాటులో లేకపోవడంతో హాట్ టాపిక్గా మారింది. అయితే వారిపై కేసులు నమోదు అయిన నేపథ్యంలో అరెస్టు చేస్తారనే భయంతో అఘోరీ, శ్రీవర్షిణి పరారైనట్లు తెలుస్తోంది. అఘోరీని వెతికి పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందం గాలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వీరిద్దరి ఫోన్లు స్విచ్చాఫ్ రావడంతో అఘోరీ వర్షిణిని బలిచ్చేందుకు తీసుకెళ్లిందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# గోలీ సోడా రీ బ్రాండింగ్



### భారత రుచికి ప్రపంచం దాసోహం

## అంతర్జాతీయంగా పెరుగుతున్న ఎగుమతులు

- నాణ్యతతో ప్రజాదరణ
- గల్ఫ్, అమెరికా, యూకెల్లో విక్రయాలు అధికం

(ప్రభాత సమాచారం, వెబ్ డెస్క్)

భారత్ లో ఒకప్పుడు అత్యంత ప్రాచుర్యం పొందిన గోలీ సోడా (గోలి పాప్) ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ దక్కించుకుంటుంది. భారత్ లోనే గాకుండా, విదేశాల్లోనూ ప్రజాదరణ పొందుతున్న గోలీ సోడా ఎగుమతులను పెంచేందుకు అపెడా (ఏపీఈడీఏ- అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ) వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నది. స్వదేశీ పానీయాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహిస్తూ ఎగుమతులు పెరిగేలా చేస్తున్నది. ఇప్పటికే భారత గోలీ సోడాకు అమెరికా, యూకె, యూరప్, గల్ఫ్ మార్కెట్లలో జనాదరణ దక్కించుకొని ఎగుమతుల్లో పెరుగుదల నమోదవుతున్నది. అయితే అప్పటి గోలీ సోడానే నేడు గోలి పాప్ సోడాగా పేరు మార్చిన అపెడా ఎగుమతులను పెంచగలిగింది. అంతేగాక ప్యాకింగ్, లేబులింగ్, ఆరోగ్యకరమైన పానీయంగా రూపుదిద్దడంలో విజయవంతమైంది. దాంతో భారత గోలీ సోడాకు విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతున్నది. గల్ఫ్ లో అతిపెద్ద రిటైల్ చైన్ లో ఒకటైన లులూ హైపర్ మార్కెట్ పెద్ద ఎత్తున గోలీ సోడాలను దిగుమతి చేసుకుంటుంది.






### భారత వారసత్వ పానీయం..

ప్రపంచ వేదికపై భారత్ గొప్ప పానీయాల వారసత్వాన్ని ప్రదర్శిస్తూ సత్తా చాటుతున్నది. అధిక నాణ్యత గల గోలీ సోడా ఉత్పత్తులను అందజేస్తూ విదేశీయుల నోటికి అసలైన రుచుల మేళవింపును ప్రదర్శిస్తుంది. దాంతో క్రమేణా అంతర్జాతీయ మార్కెట్ లో కూడా గోలీ సోడా (గోలి పాప్ సోడా)కు ఆదరణ పెరుగుతూ ఎగుమతుల్లో వృద్ధి నమోదవుతున్నది. ఎన్నో రకాల బహుళ జాతీయ సంస్థల శీతల పానీయాల రాకతో దాదాపు కనుమరుగైపోయిందనుకున్న భారతీయ గోలీ సోడా అంతకంటే రెట్టింపు వేగంతో మార్కెట్ లోకి అడుగుపెట్టి ఆరోగ్యానికి ఆరోగ్యం, నాణ్యత, రుచి మేళవింపులతో కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నది. దాంతో వీటిని సేవించిన వారు మళ్ళీ మళ్ళీ గోలీ సోడానే డిమాండ్ చేస్తుండడంతో వీటి ఎగుమతులు పెరిగాయి.

### గోలి పాప్ సోడాకు గుర్తింపు..

వీటి ప్యాకేజింగ్ , రుచి, నాణ్యత, రీ బ్రాండింగ్ వంటి విషయాల్లో అపెడా ఎన్నో జాగ్రత్తలు కూడా తీసుకున్నది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లను ఆకర్షించగలిగింది. ఇటీవలే ఇంటర్నేషనల్ ఫుడ్ అండ్ డ్రింక్ ఈవెంట్ లండన్ లో గోలీ సోడా (గోలి పాప్ సోడా) ప్రదర్శనలో మేటిగా నిలిచింది. దాంతో ఎగుమతులు మరింత పెరిగాయి. భారత దేశ వైవిధ్యమైన వ్యవసాయ, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఒక విలువైన వేదికగా ఐఎఫ్ ఈ నిలిచింది. భవిష్యత్ లో గోలీ సోడా ఓ పెద్ద పరిశ్రమగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మొత్తానికి భారతదేశ శీతల పానీయం గోలీ సోడా ఎండలోనూ కూల్ కూల్ చేస్తుంది.

## బిర్యానీ మాటున బీమారి..!

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

సరదాగా, వీకెండ్లో కుటుంబీకులు, స్నేహితులతో బిర్యానీ తిందామని రెస్టారెంట్, హొటల్కు వెళ్లామనుకునే వారు ఒక్క క్షణం ఆలోచించండి. పైన పటారం.. లోన లోటారం అన్న చందంగా మారింది జిల్లాలోని పలు హొటళ్లు, స్వీట్ షాపుల పరిస్థితి. ఇందుకు అధికారులు తాజా తనిఖీల్లో బయటపడిన కల్తీకారక ఆహారపదార్థాలే నిదర్శనం, మిరి మిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, అదాలతో అలంకరణ, గార్డెన్, రెస్టారెంట్కు వెళితే ఆకర్షించేలా వెయిటర్ డ్రెస్ కోడ్ చూసి చాలా బాగుందనుకునే వారికి అక్కడి కిచెనన్ను చూస్తే విస్తుపోవాల్సిందే. ధనార్జనే ధ్యేయంగా నిర్వాహ కులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరిం చాల్సిన ఫుడ్సేఫ్టీ అధికారులు నామ్కే వాస్తే జరిమానాకే పరిమితమవుతూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బత కలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదా ర్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాం డెడ్లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లా కేంద్రంలో ఇటీవల ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ అధికారుల తనిఖీల్లో విస్తు పోయే కల్తీకారక ఆహార ఉత్పత్తులు, కాలం చెల్లిన మసాలాలు, కిచెన్ షెడ్లో అపరిశుభ్రత బయటపడింది.

అయితే హొ టళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపుల్లో ఇలాంటి పరిస్థితి నిత్య కృత్యమే అయినప్పటికీ తనిఖీలు చేస్తే తప్పా బయట పడ టం లేదు. ఈ విషయాలు తెలియని వినియోగదారులు అక్కడికి వెళ్లి కల్తీ ఆహారంతిని ఆస్పత్రుల పాలవుతున్నారు. జిల్లా కేంద్రమే కాకుండా జిల్లాలోని దాదాపు అన్ని హొ టళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లలోనూ ఇదే పరిస్థితి. కిచెన్ లోకి వెళితే.. ముక్కు మూసుకోవాల్సిందే జిల్లాలోని పలు హొటళ్లు, రెస్టారెంట్లకు సంబంధించి కిచెన్లలోనికి వెళితే దుర్గంధం కారణంగా జిల్లా కేంద్రంలో అధికారులు గుర్తించిన కుళ్లిన మాంసం, ఆహార పదార్థాలు ము క్కుమూసుకోవాల్సిందే. ఫ్రిజ్లో నిల్వ ఉండే మాంసం, ఇతర కుళ్లిన పదార్థాలను చూస్తే ఇంకో సారి హొటల్కు వెళ్లాలనే ఆలోచన కూడా రాదు. కుళ్లిపోయిన అల్లంవెల్లుల్లి, వారానికోసారి తయారు చేసే మాసాలా క్రీతో పాటు తదితర నాసిరకం పేస్టులను వినియోగిస్తున్నారు. వాటి నుంచి దుర్గంధం రాకుండా కెమికల్స్ చల్లుతున్నారు. జిల్లా కేంద్రంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్సేఫ్టీ అధికారులు పలు హొటళ్లను తనిఖీ చేయగా పలు విషయాలు బయటపడ్డాయి. చాలా హొటళ్లలో బిర్యానీ చేసిన తర్వాత మిగిలిపోతే అందులోని ముక్కలను తీసి మరుసటి రోజు వేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వాసన రాకుండా, ఘుమఘుమలాడేలా అందులో టెస్టింగ్ పౌడర్, ఇతర రసాయనాలను కలుపుతున్నారు. ఇలాంటి భోజనం చేసే వారు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మిఠాయిల తయారీలో వాడిన నూనెనే వాడటం, రుచి కోసం కెమికల్స్ వేయడం, కల్తీ పాలు, నెయ్యి, ఇతర పదార్థాలను కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెల గాటమాడుతున్నారు. ఈ కల్తీ విషయం జిల్లాలో ఫుడ్సేఫ్టీ అధి కారులు జరిపిన తాజాబయట పడింది.

**చుట్టపుచూపుగా తనిఖీలు..**

అయితే ఫుడ్సేఫ్టీ అధికారులు ఏడాదికోసారి చుట్టపుచూపు గా తనిఖీలు చేసి మమా అనిపిస్తున్నారనే విమర్శలూ లేక పోలేదు. రెండు, మూడు హోటళ్లు, స్వీట్ షాపులను తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు 'మామూలు' గా వ్యవహరిస్తూ కఠిన చర్యలకు వెనుకాడుతుండడంతో నిర్వాహకులు జంకడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా నిత్యం కల్తీ ఆహారం ఘటనలు చోటు చేసుకోవడంతో రెండు రోజుల క్రితం నిర్మల్ జిల్లాలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లతో స్వీట్ దుకాణాలపై హైదరాబాద్కు చెందిన ప్రత్యేక బృందం దాడులు నిర్వహించింది.. ఈ దాడుల్లో భారీ ఎత్తున నాసిరకం వస్తువులతో పాటు కుళ్లిన మాంసం, కాలం చెల్లిన పదార్థాలు లభ్యమయ్యాయి.. అంతే కాకుండా మోతాదుకు మించి వంటకాల్లో రసాయనాలు వాడుతుండడం ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో అధికారులు హోటళ్ల నిర్వాహకులు జరిమానా విధించారు.

# దుబాయి మృతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు



- జపాన్ పర్యటన నుంచి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం



**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకులు కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దుబాయి నుంచి మృత దేహాలను స్వదేశానికి త్వరగా తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జపాన్ పర్యటనలో ఆయన గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా తన నిర్ణయాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్‌సాగర్‌తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్ దుబాయిలో హత్యకు గురయ్యారు. ఈ హత్యపై స్పందించిన సీఎం సహాయక ఈ చర్యలకు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దుబాయిలోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. మరో వైపు సీఎం ఆదేశాలతో ఎన్ఆర్ అడ్వయి జరీ కమిటీ చైర్మన్ బీఎం వినోద్ కుమార్ బృందం మృతుల కుటుంబాలను పరామర్శించారు. వారి ఆర్థిక పరిస్థితిపై ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా మృతదేహాలను స్వదేశానికి తెప్పించడంతో పాటు ఏదైనా శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వండి

- మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ వినతి
- బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై మంత్రితో చర్చ

**ముథోల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలంలో చేపడుతున్న బీటి రోడ్ల పనులకు అటవీ శాఖ నుండి అనుమతిలివ్వాలని, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వినతి పత్రాన్ని అందించారు. గురువారం ఆయన హైదరాబాదులో మంత్రిని కలిశారు. కుభీర్ నుండి దోదర్న, కుభీర్ నుండి తోటంబా, కుంటాల మండలంలో దౌనెల్లి నుండి మహారాష్ట్ర బార్డర్ వరకు చేపడుతున్న రోడ్ల నిర్మాణాల్లో కొంత ఫారెస్ట్ భూమి ఉందని, వాటికి అటవీశాఖ అనుమతి కావాలని, అధికారులు అడ్డుపడుతున్నారన్నారు. ప్రజా సౌలభ్యం కోసమే రోడ్ల నిర్మాణం జరుగుతుందని, తక్షణం అను మతికై అటవీశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. అనంతరం బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై మంత్రితో చర్చించారు. అదేవిధంగా పలు సమస్యలను మంత్రికి విన్నవించారు.

# రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన ఎంపీ నగేష్

## ఆదివాసుల సమస్యలపై గవర్నర్‌కు వినతి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ కలిసారు. హైదరాబాద్‌లో గురువారం జిల్లాకు చెందిన ఆదివాసీలతో గవర్నర్‌ను కలిసిన ఎంపీ శాలువా పూలబొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసుల అధికారం ఐటీడీఏ పీవోలకే ఉండాలని, రాష్ట్ర గిరిజన సలహా మండలి సమావేశం జరపాలని కోరారు. ఐటిడిఏ గవర్నమెంట్ బాడీ సమావేశాలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సార్ మెడీ మెస్రం దుర్గు, పెందుర్ గోపి, పెందురు ప్రభాకర్, కొమరం అటల్ రావు, అరక వసంతరావు, గిరి, జమర్ తదితరులు పాల్గొన్నారు.





## భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం దోహదం

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంపై అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచం పాడ్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేలా ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల వేగవంతమైన పరిష్కారానికి ఇది దోహదపడుతుందన్నారు. రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. భూ వివాదాల విషయంలో అప్పీల్ ప్రక్రియ ఉచిత న్యాయసహాయంతోపాటు, ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. భూధార్ కార్డుల రూపంలో రైతులకు భూముల వివరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో లేని సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ, సాదా బైనామాల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో రైతులకు వివరించారు. అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ఇంద్రవెల్లి సభను విజయవంతం చేద్దాం

## ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పిలుపు

**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఈనెల 20న జరిగే అమరవీరుల సంస్మరణ సభకు రావాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు రగల్ జెండా కమిటీ సభ్యులు కోరారు. ఉట్నూర్ మండల కేం ద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువా రం ఎమ్మెల్యేను కలిసి సభ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అమరుల వీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివాసీలు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ము ఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రగల్ జెండా కమిటీ అధ్యక్షుడు తోడసం నాగోరావు, మాజీ అధ్యక్షుడు కోరెంగ సుంకట రావు, ఆదివాసీ సంఘాలు నాయకులు మెస్రం నాగనాథ్, జుగ్నాక భార త్, దుర్వ ప్రశాంత్ పాల్గొన్నారు.

